పత్రికాప్రకటన                                                    కాకినాడ, 01 జూలై, 2019.

ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడే రక్తదానం అన్ని దానాల్లోకి ఉత్కృష్టమైనదని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలిపారు.

జూలై 1వ తేది భారతీయ స్టేట్ బ్యాంకు 64వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించి బ్యాంకు ప్రాంతీయ వ్యాపార కార్యాలయం, కాకినాడ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక నూకాలమ్మ గుడి, రాజాటాంక్ సమీపంలోని ఎస్‌బిఐ ప్రాంతీయ వ్యాపార కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలక్టర్ డి.మురళీధరరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం అందించిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందిస్తూ, కేవలం ప్రత్యేక సందర్భాలలోనే కాకుండా రక్తదానాన్ని ఒక మంచి అలవాటుగా మలచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మరో అతిధిగా హాజరైన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ వై.డి.రామారావు మాట్లాడుతూ రక్తదానం అందించిన బ్యాంకు సిబ్బంది సేవా భావం మరింత మందికి స్ఫూర్తి నందిస్తుందనారు. స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ డి.రాజారామ మోహన్ రాయ్ రక్తదాన అవస్యకతను వివరించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 50 మంది ఎస్.బి.ఐ. సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొన రక్తం అందజేశారు.

(సమాచార శాఖచే జారీ)